అమ్మఒడి.. చదువుల బడి



ఈమె పేరు బుర్రకాయల నీలిమ గుమ్మాళ్లపాడు గ్రామం. భర్త కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. రెక్కల కష్టంతో బతుకుతున్న వీరిలా కాకుండా పిల్లలకు మంచి భవిష్యత్ కల్పించాలని తపించారు. ప్రైవేట్ స్కూల్‌లో మంచి చదువులు చదివించాలని భావించే వారు. పెద్ద ఫీజులు కట్టాలని తెలిసి నిరుత్సాహ పడ్డారు. అంతలోనే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావడం అమ్మఒడితో పిల్లల చదువుకు ఆదుకుంటుండటం, మనబడి నాడు – నేడుతో స్కూల్ రూపు రేఖలు మార్చేయడంతోపాటు గోరుముద్దతో మంచి పోషకాహారం, బడికి పంపే పిల్లలకు బూట్లు, బట్టలు, స్కూల్ బ్యాగు వంటి విద్యా కానుక కిట్లు అందించడంతో వారి కోరిక నెరవేరింది. తమ కుమార్తె శ్యామలను ప్రభుత్వ బడికి పంపించి వారి ఆశ నెరవేర్చుకున్నారు. చిన్నవాడైన బాబునూ ప్రభుత్వ స్కూల్‌లోనే వేస్తామని, మేము చాలా సంతోషంగా ఉన్నామని తెలిపారు.

- పేదింటి పిల్లల విద్యకు ప్రభుత్వం చేయూత
- ఏటా తల్లుల ఖాతాలో నగదు జమ
- మండలంలో 11,720 మందికి లబ్ధి



రావికమతం ప్రభుత్వ బడిలో శ్రద్ధగా పాఠాలు వింటున్న విద్యార్థులు



మండలం- రావికమతం	
గ్రామ పంచాయతీలు	28
పాఠశాలలు	54
హైస్కూళ్లు	11
జూనియర్ కాలేజీ	1
మొత్తం విద్యార్థులు	11,720
ఏడాదికి లబ్ధి	రూ.17.58 కోట్లు
నాలుగేళ్లలో	రూ.70 కోట్లు పైగానే

అమ్మఒడికి అర్హతలు:

- ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని ఏటా జూన్‌లో అమలు
- విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు 75 శాతం హాజరవ్వాలి
- విద్యార్థి పేరెంట్స్‌కు తెల్లరేషన్ కార్డు ఉండాలి
- తెల్ల రేషన్ కార్డుదారుల బిడ్డ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నా ఈ పథకం వర్తింపు

రావికమతం: నవరత్నాల్లో అత్యంత ప్రతిష్టాత్మక పథకం జగనన్న అమ్మఒడి. ఈ పథకం పేద విద్యార్థుల కుటుంబాల్లో ఎన్నో వెలుగులు నింపింది. వారి విద్యా జీవన విధానాన్ని సమూలంగా మార్చేసింది. ఈ నేపథ్యంలో పేదింటి బిడ్డ ఎన్నడూ లేనట్టుగా కార్పొరేట్ తలదన్నే రీతిలో ప్రభుత్వ బడుల్లోనే ఉన్నతమైన విద్య, సకల సదుపాయాలు అందుకుంటున్నాడు. పైగా కార్పొరేట్ స్కూల్‌లో చదువుకు రూ.లక్షలకు లక్షల డబ్బులు ధారబోయాలి. కానీ ప్రభుత్వ బడుల్లో ఉచిత చదువుతోపాటు ఆ అతడి తల్లికి నగదు ఆసరా ప్రభుత్వమే కల్పిస్తోంది. ఏకంగా రూ.15 వేలను ఆ బిడ్డ తల్లి ఖాతాలో వేస్తోంది. అయితే ఇందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి తిరిగి ఇస్తుండటం గమనార్హం. ఈ విధంగా ఒకటి నుంచి ఇంటర్ వరకూ దేశంలోనే ఎక్కడా లేని సదుపాయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కల్పిస్తున్నారు.

పిల్లల చదువుతోపాటు నాకు హోదా



ఒకప్పుడు ప్రభుత్వ స్కూల్ అంటే బందుల దొడ్డిలా ఉందనే వారు. ఇప్పుడు స్కూల్‌లో మంచి వసతులున్నాయి. మా పిల్లలిద్దరినీ ప్రభుత్వ స్కూల్‌కు పంపిస్తున్నాను. మంచి విద్య, మంచి పోషకాలు కలిగిన రోజుకో వెరైటీ భోజనం ఉంటోంది. మా పిల్లలను చదివిస్తున్నందుకు గానూ నా ఖాతాలో డబ్బులు పడుతున్నాయి. పైగా నాకు స్కూల్ కమిటీ చైర్మన్‌గా హోదా లభించింది. స్కూల్‌లో సౌకర్యాలు చూస్తుంటే మతిపోయేలా ఉన్నాయి. మాకు చాలా గర్వంగా ఉంది. మా పిల్లలే కాదు గ్రామంలో ఎంతో మంది ప్రైవేటు స్కూల్ మానిపించేసి ప్రభుత్వ స్కూల్‌కు పంపిస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నంత వరకూ మా పిల్లల భవిష్యత్‌కు ఢోకా లేదు.

– గర్రెడ్డి చినమ్మలు, దొండపూడి, రావికమతం మండలం

నేడు నాల్గో విడత 'ఆసరా' చెక్కుల పంపిణీ

- 20 వేల మందికి రూ. 14.57 కోట్ల మంజూరు



దిబ్బిడిలో సభ వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

చోడవరం: వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం స్థానిక శివాలయం సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు డ్వాక్రా మహిళలకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లుగా ఏటా డ్వాక్రా మహిళకు రుణ మాఫీ డబ్బులు వేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు దఫాలు రూ. 43.71 కోట్లు వారి ఖాతాల్లో వేయగా, ఇప్పుడు నాల్గో విడతగా 1,921 డ్వాక్రా సంఘాల పరిధిలో 20,311 మంది డ్వాక్రా మహిళలకు రూ. 14.57 కోట్లు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని డ్వాక్రా మహిళలకు అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

నేడు దిబ్బిడి హై స్కూల్‌లో..

బుచ్చెయ్యపేట: దిబ్బిడి హైస్కూల్‌లో వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నారు. మండలంలో 35 పంచాయతీల్లో 1,290 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. 15,747 మంది మహిళలకు రూ.30.40 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే మూడు విడతలుగా నగదు అందించిన ప్రభుత్వం నాల్గోవ విడత పంపిణీకి తగిన ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి కే అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, ఎంపీడీవో వెంకటాచార్య, వెలుగు ఏపీఎం బాలరాజు గురువారం సభా వేదిక ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలు గ్రామాల నుంచి వచ్చే మహిళలకు అసౌకర్యం కలకుండా వసతి, తాగునీటి సదుపాయాలు కల్పించారు.

ఆసరా బహిరంగ సభ రేపు

రావికమతం: డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కులు అందించేందుకు కొత్తకోట హైస్కూల్‌లో శనివారం బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో భానోజీరావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

కార్యాలయాల పనితీరుపై అవగాహన



ఎమ్మార్సీ కార్యాలయం వద్ద అవగాహన కల్పిస్తున్న ఎంఈవో మూర్తి

మాకవరపాలెం: ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి పాఠ్యాంశం ఉంది. ఈ నేపథ్యంలో గురువారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలోని నాలుగు నుంచి ఏడో తరగతి విద్యార్థులతో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా మాకవరపాలెంలో ఎంఈవో, ఎంపీడీవో, తహసీల్దార్, వెలుగు, విద్యుత్ శాఖ కార్యాలయాలతోపాటు పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి వాటి పనితీరును ఎంఈవో మూర్తి, హెచ్‌ఎం కె.రాము వివరించారు. ప్రత్యక్షంగా కార్యాలయాల సందర్శనతో వారికి మరింతగా అవగాహన పెరుగుతుందనే ఉద్దేశంతో క్షేత్ర పర్యటన నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు లోవరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



కుంకుమ పూజల్లో భారీగా పాల్గొన్న భక్తులు

మాకవరపాలెం: స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. ధార్మిక పర్యటనలో భాగంగా బ్రహ్మంగారి మఠం నుంచి వచ్చిన పీఠాధిపతులు, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ



విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి హారిక

దేవరాపల్లి: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని వేచలం పీహెచ్‌సీ వైద్యాధికారి బి. హారిక అన్నారు. ఎం. అలమండ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం నిర్వహించిన రక్త పరీక్షల (హెచ్‌బీ టెస్ట్) శిబిరాన్ని ఆమె సందర్శించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్షల ద్వారా రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ప్రతీ విద్యార్థి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో హెచ్‌బీ పరీక్షలు చేస్తున్నామన్నారు.

నేడు ఆర్బీకే భవనం ప్రారంభం



రైతు భరోసా కేంద్రం

బుచ్చెయ్యపేట: తురకలపూడిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఇక్కడ రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించారు. తురకలపూడి, కరక గ్రామాల రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉండటంతోపాటు రైతుల పంట ఉత్పత్తులు అమ్ముకునేందుకు, రైతు సమావేశాలు నిర్వహించుకునేందుకు విశాలంగా నిర్మించారు. గ్రామంలో దీన్ని వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభోత్సవంలో అన్ని గ్రామాల నాయకులు, రైతు సంఘ నాయకులు పాల్గొనాలని పార్టీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు కోరారు.

గడ్డివాము దగ్ధం

మాడుగుల రూరల్: మాడుగుల సమీపంలో మోసూరి వారి కొత్త కళ్లాల వద్ద గురువారం రాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల గడ్డివాము దగ్ధమైంది. ధాన్యం కాలిపోయాయి. మాడుగుల అగ్నిమాపక సిబ్బంది శకటంతో వచ్చి మంటలు ఆర్పివేశారు. రూ.10 వేల నష్టం వాటిల్లిందని ఖండివరం గ్రామ రైతు మోసూరి నాగరాజు వాపోయాడు. బాధితుడిని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుంకర శ్రీనివాసరావు పరామర్శించారు.

గర్భిణులకు మెరుగైన వైద్యం



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి శైలజ

కె.కోటపాడు: గర్భిణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వైద్యాధికారి శైలజ తెలిపారు. గురువారం లంకవానిపాలెం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మంది గర్భిణులను ఆమె పరీక్షించి ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యం క్షేమదాయకంగా ఉంటుందని వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ జె.సన్యాసిరావు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ



రహదారి భద్రతపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డ వెలుగు సిబ్బంది, అధికారులు

కె.కోటపాడు: వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటించి ప్రయాణాలు సాగించాలని మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, జిల్లా స్త్రీనిధి ఏజీఎం వెంకునాయుడు తెలిపారు. వెలుగు ఆధ్వర్యంలో గురువారం కె.కోటపాడులో రహదారి భద్రతపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్లు కూడలిలో మానవహారంగా ఏర్పడి భద్రతా పరమైన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రాజేశ్వరి మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహన ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దన్నారు. ఏపీఎం పి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ భద్రత గుర్తించి వాహనదారులు బంధాలను పెంచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో సీసీలు వెంకటరావు, సన్యాసిరావు, సీతంనాయుడు, సూర్యనారాయణ, సింహాచలంనాయుడు, సురేష్ పాల్గొన్నారు.

గొలుగొండ: మితిమీరిన వేగం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు గురికావొద్దని ఎస్ఐ కృష్ణారావు తెలిపారు. గొలుగొండలో రహదారి భద్రతపై వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వెలుగు అధికారులు మంగ, కనకలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ కసపల్లి అప్పారావు, శ్రీరామ్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావును కలిసిన దళిత సంఘాల నాయకులు

నర్సీపట్నం: మృతి చెందిన హాస్టల్ విద్యార్థి దావీద్‌రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావుకు వినతిపత్రం అందజేశారు. దళిత సంఘాల ఐక్యవేదిక ఉత్తరాంధ్ర జిల్లాల గౌరవాధ్యక్షుడు డి.కె.ఎస్.ఎస్. ప్రసాద్, రెల్లి హక్కుల పోరాట సమితి నాయకుడు యర్రంశెట్టి పాపారావు, ఐక్యవేదిక నాయకుడు గాతాడ సహదేవుడు చైర్మన్‌ను కోరారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు ఐదెకరాల భూమి, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

'చలో పాయకరావుపేట'పై విస్తృత ప్రచారం

దేవరాపల్లి: అంబేడ్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10న తలపెట్టిన చలో పాయకరావుపేట దళితవాడ పంచాయతీ సాధన సంకల్ప సభను విజయవంతం చేయాలని ఏఐఎం సభ్యులు కోరారు. గురువారం దేవరాపల్లి, వెంకటరాజుపురం, తెనుగుపూడి, గరిశింగి, తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎయిమ్ మండల అధ్యక్షుడు దువ్వాడ రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయం ఎయిమ్‌తోనే సాధ్యమన్నారు. ఈ సభకు ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐపీఎస్ పీవీ సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అనకాపల్లి జిల్లా ఎయిమ్ సలహాదారు మచ్చ వీర్రాజు, మండల నాయుకులు మచ్చ మహేష్ పాల్గొన్నారు.

ఓటు ఎంతో విలువైంది



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ రమేష్‌కుమార్



మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీమోహనరావు

మాకవరపాలెం: స్థానిక వెలుగు కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. గురువారం సాయంత్రం డ్వాక్రా మహిళలకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ఇక్కడ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీమోహనరావు మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనదన్నారు. దీనిని ఎవరి ప్రలోభాలకు తలొగ్గకుండా సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు శంకర్, వెలుగు ఏపీఎం చినబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

నాతవరం: ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎస్.రమేష్‌కుమార్, ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు, నేటి పరిస్థితులపై మహిళలు ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా డ్వాక్రా సంఘాలకు ఓటు వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే క్షేత్ర స్థాయిలో ఓటర్లును చైతన్య పరుస్తారన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మర్రి లక్ష్మి, ఎంపీడీవో కార్యాలయ సూపరిటెండెంట్ పోలుపర్తి పార్థసారథి, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీనగర్‌కు తొలగిన మురుగు సమస్య



జేసీబీతో పనులు చేయిస్తున్న ఉప సర్పంచ్ దేవా

రావికమతం: కొత్తకోట గాంధీనగర్‌లో ఏళ్ల తరబడి పట్టి పీడిస్తున్న మురుగు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఇక్కడ బీఎన్ రోడ్డుకు ఆరడుగుల లోతట్టు ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వాడుక నీరు పోయే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గడపగడపకు మన ప్రభుత్వం నిధులు నుంచి రూ.20 లక్షలు మంజూరు చేశారు. వీటితో ఇప్పటికే అక్కడ సీసీడ్రైనేజీ, రోడ్డు నిర్మించారు. మూడు వీధుల్లో వాడుక నీరు, మురుగు పోయేందుకు అడ్డుగా ఉన్న మట్టిదిబ్బలను, కాలువల్లో పూడికను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ పనులను గురువారం ఉప సర్పంచ్ పందల దేవా పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న జిల్లాస్థాయి గుర్రప్పందాలు



నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

బుచ్చెయ్యపేట: మంగళాపురంలో జిల్లా స్థాయి గుర్రప్పందాలు, ఎడ్లబళ్ల పరుగు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఇక్కడ ఆంజనేయస్వామి తీర్థం సందర్భంగా గురువారం నిర్వహించిన ఈ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గుర్రం పందెంలో మొదటి ఐదు బహుమతులను కుమార్(దేవరాపల్లి), సాయితేజ(వడ్డాది), మోదమాంబ(గవరపాలెం) రమేష్(భోగాపురం), సాయి(దేవరాపల్లి) దక్కించుకున్నారు. మొదటి నాలుగు స్థానాల్లో పెద్దాడ ప్రసాద్(మంగళాపురం), అప్పాన లక్ష్మి(ఖండిపల్లి), పల్లా తాతారావు(మంగళాపురం), ఎం.నాయుడు(దేవరాపల్లి) ఎడ్లు నిలిచాయి. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బహుమతులు ప్రదానం చేశారు.

ఘనంగా నెహ్రూ తీర్థం

మాడుగుల రూరల్: కె.జె.పురంలో మాజీ ప్రధాని దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తీర్థం గురువారం ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిసా టాలెంట్ యూత్ ఆధ్వర్యంలో శాలిపేట వీధిలో నెహ్రూ విగ్రహానికి సర్పంచ్ జామి రమణబాబు, ఎంపీటీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చెత్త బుట్టల పంపిణీ



చెత్తబుట్టలు అందిస్తున్న సర్పంచ్ నర్సింహమూర్తి

చీడికాడ: పంచాయతీ ఇచ్చిన బుట్టల్లోనే తడి, పొడి చెత్త వేయాలని సర్పంచ్ వంటాకు నర్సింహమూర్తి తెలిపారు. వీరభద్రపేటలో గురువారం ఆయన గ్రామస్తులకు తడి చెత్త, పొడి చెత్త వేసేందుకు రెండు బుట్టలు చొప్పున 600 బుట్టలు పంపిణీ చేశారు. ఈ బుట్టల్లో వేసిన చెత్తను స్వీపర్లు రోజూ ఇంటింటికీ వచ్చి తరలిస్తారన్నారు. రోడ్ల పక్కన, మురుగు కాలువల్లో చెత్త వేయొద్దని సూచించారు.

ఎం బుక్ నమోదు చేయని సిబ్బందిపై ఫిర్యాదు



ఎంపీడీవో రాంబాబుకు ఫిర్యాదు చేస్తున్న మాజీ సర్పంచ్ లాలం లోవ



జిల్లేడుపూడిలో నిర్మాణం పూర్తి చేసిన భవనం

నాతవరం: నిర్మాణం పూర్తి చేసిన భవనానికి ఎం బుక్ రికార్డు చేయకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా దిగువ స్థాయి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లేడుపూడి మాజీ సర్పంచ్ లాలం లోవ ఆగ్రహించారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో జె.రాంబాబుకు ఫిర్యాదు చేశారు. జిల్లేడుపూడి పంచాయతీలో రైతులు వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి భవన(గొడౌన్) నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తంలో ప్రభుత్వ వాటా కింద 80 శాతం, రైతు సంఘం వాటా 20 శాతం కాగా, నాతవరం రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన భవనం నిర్మించారు. ఆ సమయంలో ఉద్యానవన శాఖ అధికారులు రూ.3 లక్షల చెల్లింపులు చేశారు. ప్రస్తుతం నూతన భవన నిర్మాణం పూర్తయి ఆర్నెల్లు దాటినా బిల్లులు చెల్లించేందుకు సచివాలయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఎం బుక్ నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి అధికారులు బిల్లులు చెల్లింపుల విషయంలో జాప్యం చేస్తున్నారని మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తమ పార్టీకి వ్యతిరేకం కావడంతోనే ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిబంధనల ప్రకారం బిల్లులు వచ్చేలా చేస్తానని ఎంపీడీవో తెలిపారు. రైతు సహకార సంఘం కార్యదర్శి ఆర్. జగ్గారావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శృంగవరంలో ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి అనుషా

నాతవరం: జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ ఆధ్వర్యంలో గురువారం శృంగవరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 140 మందికి డాక్టర్ అనుషా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెచ్ఐవీ, సుఖవ్యాధులపై ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్‌పర్సన్ ఎస్. గోవిందరావు అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి సర్పంచ్ ఉలబాల ఎర్రయ్యమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు ఉలబాల శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించారు. పంచాయతీ కార్యదర్శి కవిత, జోనల్ సూపర్‌వైజర్ రమణ, ఎంఎల్‌హెచ్‌పీ సూర్యకళ, హెల్త్ అసిస్టెంట్ జయకుమార్ పాల్గొన్నారు.

శ్మశానంలో తుప్పల తొలగింపు



జేసీబీ సహాయంతో తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

రావికమతం: ఎంపీటీసీ–2 పూడి దేవా ఆధ్వర్యంలో గురువారం కొత్తకోటలో చిన్నమ్మ చెరువు వద్ద శ్మశానవాటికలో తుప్పలను తొలగించారు. ఇక్కడ పెద్ద ఎత్తున తుప్పలు బలిసి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు ఎంపీటీసీకి సమస్య వివరించడంతో ఆయన కొంత మొత్తం నిధులు కేటాయించి పనులు చేయించారు.

ఆకట్టుకున్న పగటి వేషాలు

రోలుగుంట: గౌరీపరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా రోలుగుంటలో పగటి వేషాలు ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకూ కొంతమంది స్థానికులు వైద్యుడు–రోగి, అత్తా కోడళ్లు, బుడబుక్కల వేషం, జానపద వేషాలు ప్రదర్శిస్తున్నారు. వీరభద్ర సంఘం ఆధ్వర్యంలో శూలాల ప్రదర్శన నిర్వహించారు.



ఉత్సవాల్లో బుడబుక్కల వేషధారులు